క్లుప్తంగా

మంత్రికి సన్మానం



మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని సన్మానిస్తున్న పల్లె శ్రీనివాస్‌గౌడ్

ఆలేరు: మండలానికి చెందిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్ గౌడ్ మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని సచివాలయంలో కలిసి సన్మానించారు. అనంతరం సచివాలయంలోని ఆయన ఛాంబర్‌లో వరంగల్ జిల్లా నాయకులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

సమయపాలన పాటించాలి



రికార్డులు పరిశీలిస్తున్న కలెక్టర్

వలిగొండ : ప్రభుత్వ వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం వలిగొండలోని పీహెచ్‌సీని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించి మాట్లాడుతూ అత్యవసర విభాగం సిబ్బంది అంతా అందుబాటులో ఉండాలని ఆదేశించారు. శానిటేషన్ సిబ్బంది ఆస్పత్రిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులను పరీక్షలకు ప్రైవేట్ ల్యాబ్‌లకు పంపిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట వైద్యాధికారి తేజస్విని, సిబ్బంది అరుణ, ప్రీతం బాబు, సుశీల, చంద్రయ్య ఉన్నారు.

ప్రమాణ స్వీకారోత్సవం



ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న ఇన్నర్ వీల్ క్లబ్ నూతన కార్యవర్గం సభ్యులు

భువనగిరి : పట్టణ కేంద్రంలో ఇన్నర్‌వీల్ క్లబ్ నూతన కార్యవర్గం సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవాన్ని నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడిగా లావణ్య, ప్రధాన కార్యదర్శిగా వెంకమ్మ, కోశాధికారిగా స్వాతి, ఉపాధ్యక్షుడిగా డాక్టర్ అశ్లేష, జాయింట్ సెక్రటరీగా భాగ్య ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం వికలాంగులకు సైకిళ్లను, ఆశావర్కర్లకు చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ డిస్ట్రిక్ చైర్మన్ స్వర్ణలత, సుభాషిణి, ఉమాదేవి, డాక్టర్ జయశ్రీ, బండారు జయశ్రీ, జ్యోతి, సునిత, సుమిత్ర తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

చౌటుప్పల్ : మండలంలోని ఎస్.లింగోటం సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా తాళ్ల సింగారంతో పా టు ఎస్.లింగోటం గ్రామాల్లో బుధవారం ఉద యం 7గంటల నుంచి 11గంటల వరకు వి ద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ రాజుల సతీష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

సీపీఎం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

సంస్థాన్ నారాయణపురం: రాచకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటుకు నిధులు మంజురు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రం నుంచి మర్రిగూడ మండలంలోని శివన్నగూడం ప్రాజెక్టు వరకు బైక్‌లతో ర్యాలీ నిర్వహించారు. సంస్థాన్ నారాయణపురం మండలానికి సాగు జలాలు అందించే రాచకొండ లిఫ్ట్‌కు నిధులు మంజురు చేసి, పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

ఉప్పును తక్కువగా వాడాలి

భువనగిరి : ఉప్పును తక్కువగా వినియోగించడం వల్ల రక్తపోటును తగ్గించుకోవచ్చని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మనోహర్ అన్నారు. అసంక్రమిత వ్యాధుల నివారణపై అవగాహన కల్పించేందుకు మంగళవారం భువనగిరి కలెక్టరేట్‌లో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ ఆధ్వర్యంలో పీహెచ్‌సీల వైద్యాధికారులు, మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్లకు ప్రారంభించిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ శిల్పిని, యశోద, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సాయిశోభ, రామకృష్ణ, వీణ, సుమన్ కళ్యాణ్, ప్రోగ్రాం ఇన్‌చార్జి శ్రవణ్, మురళీ, కళ్యాణి, లతిక తదితరులు పాల్గొన్నారు.

శివప్రసాద్‌కు 'గురుగౌరవ్' పురస్కారం

భూదాన్‌పోచంపల్లి : పోచంపల్లికి చెందిన కూచిపూడి రిథం సొసైటీ వ్యవస్థాపకుడు, సంగీత నాట్యాచార్యుడు నారమల్ల శివప్రసాద్‌కు గురు గౌరవ్ పురస్కారం లభించింది. హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయంలో మహతి ఆర్ట్స్ థియేటర్స్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో పురస్కారాన్ని శ్రీ సరస్వతీ ఉపాసకులు దైవజ్ఞశర్మ, పద్మశ్రీ కొలుకలూరి ఇనాక్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సంగీత నాట్యాచార్యులు మోహన్‌రావు, లక్ష్మితులసి, శ్రీలత, నిహారిక, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా లేకుంటే ఆగమే..!

- జ్యూవెలరీ దుకాణాల్లో సరిగ్గాలేని సెక్యూరిటీ
- సూర్యాపేట ఘటనతో ఉలిక్కిపడిన వ్యాపారులు
- జాగ్రత్తగా ఉండాలంటున్న పోలీసులు



రాజాపేటలో జ్యూవెలరీ దుకాణదారులతో మాట్లాడుతున్న ఎస్‌ఐ



దుకాణదారుడికి అవగాహన కల్పిస్తున్న పోలీస్ సిబ్బంది

యాదగిరిగుట్ట: సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆదివారం అర్ధరాత్రి ఓ బంగారం షాపులో దొంగల ముఠా రూ.8కోట్ల విలువ చేసే బంగారం, రూ.18లక్షల నగదును దొంగిలించి భారీ దోపిడీకి పాల్పడడం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కలకలం రేపుతోంది. ఈ నేపథ్యంలో యాదాద్రి భువనగిరి జిల్లాలోని జ్యూవెలరీ వ్యాపారులు ఒక్కసారిగా ఉలిక్కిపడుతున్నారు. జ్యూవెలరీ దుకాణాల్లో భద్రత ఎంతా.. సీసీ కెమెరాలు ఉన్నాయా.. అవి సరిగ్గా పని చేస్తున్నాయా..అలారం సిస్టమ్ ఉందా.. వాచ్‌మెన్లు రాత్రి సమయంలో ఉంటున్నారా.. అనే అంశాలపై ప్రశ్నలు ఉత్పత్నం అవుతున్నాయి. సూర్యాపేటలో అంత పెద్ద మొత్తంలో బంగారం ఉన్నా వాచ్‌మెన్లు, అల్లారం లేకపోవడంతో అక్కడ దోపిడీకి, దొంగలకు మార్గం సుమగం అయినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో జిల్లాలోని జ్యూవెలరీ దుకాణాల యాజమాన్యులు అప్రమత్తం కావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికే జ్యూవెలరీ దుకాణాల యాజమానులతో పోలీసులు సైతం సమావేశాలు ఏర్పాటు చేసి అప్రమత్తం చేశారు.

జిల్లాలో వందకు పైగానే దుకాణాలు..

జిల్లా వ్యాప్తంగా పెద్ద, చిన్నవి కలిసి సుమారు 100కు పైగా జ్యూవెలరీ దుకాణాలున్నాయి. ఇందులో యాదగిరిగుట్ట, భువనగిరి, ఆలేరు, చౌటుప్పల్ వంటి ప్రాంతాల్లో 20కి పైగా పెద్ద దుకాణాలుండగా.. ఆయా ప్రాంతాల్లో చిన్న స్థాయిలో మిగతా దుకాణాలు ఉన్నాయి. వీటి ద్వారా రోజు రూ.లక్షల్లో వ్యాపారం జరుగుతుంది.


నిబంధనల ప్రకారం..

నిబంధనల ప్రకారం జ్యూవెల్లరీ దుకాణాల వద్ద వాచ్‌మెన్లు తప్పనిసరిగా ఉండాని పోలీస్ సూచిస్తోంది. అదే విధంగా షాప్‌కు నలుదిక్కులా నిఘా కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాల్సి ఉంది. అంతే కాకుండా పటిష్టమైన లాకర్లు, వాటిని ఎవరైనా తాకితే మోగే విధంగా అలారం సిస్టమ్ ఏర్పాటు చేసుకోవాలని పోలీసులు ఆదేశాలు జారీ చేస్తున్నారు. కానీ నగల దుకాణాల వద్ద ఎక్కడ కూడా వాచ్‌మెన్లు లేరు. సీసీ కెమెరాలు ఉన్నప్పటికీ పూర్తి స్థాయిలో పనిచేయడం లేదు.

జాతీయ రహదారి ఉండడంతో..

జిల్లా మీదుగా జాతీయ రహదారులు ఉండడం, హైదరాబాద్‌కు జిల్లా సైతం దగ్గర్లో ఉండడంతో దొంగతనాలు నిత్యకృత్యం అయ్యాయి. చిన్నచిన్న చోరీల నుంచి పెద్ద పెద్ద దోపిడీలు సైతం జరుగుతున్నాయి. ఈ క్రమంలో జ్యూవెలరీ దుకాణదారులు అప్రమత్తం కావాలని పోలీస్‌శాఖ సూచిస్తోంది. నిబంధనల ప్రకారం తప్పనిసరిగా వాచ్‌మెన్లు, సీసీ కెమెరాలు, వాటితో పాటు తగు జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరిస్తుంది.

సెక్యూరిటీ ఏర్పాటు చేసుకోవాలని చెప్పాం



యాదగిరిగుట్ట ఏసీపీ పరిధిలోని జ్యూవెలరీ దుకాణాల యాజమానులతో సమావేశాలు నిర్వహించాం. దుకాణాల వద్ద తప్పనిసరిగా సెక్యూరిటీని ఏర్పాటు చేసుకోవడంతోపాటు అలారం సిస్టమ్ పెట్టుకోవాలని సూచించాం. ఎట్టి పరిస్థితుల్లో గోల్డ్‌ను, నగదును దుకాణాల్లో పెట్టవద్దు. వివిధ బ్యాంక్‌లకు సైతం సెక్యూరిటీ గార్డ్, అలారం సిస్టమ్ పెట్టుకోవాలి.

– శ్రీనివాస్‌నాయుడు, ఏసీపీ యాదగిరిగుట్ట

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



రేషన్‌కార్డు మంజూరు పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే వీరేశం, చిత్రంలో కలెక్టర్

రామన్నపేట : అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కలెక్టర్ హనుమంతరావుతో కలిసి నూతన రేషన్ కార్డుల మంజూరు పత్రాలతొ పాటు కల్యాణలక్ష్మి, ఎన్‌ఎఫ్‌బీఎస్, సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పాలనలో విద్యుత్ శాఖలో జరిగిన అవకతవకలపై విచారణ నివేదిక వచ్చిన తరువాత మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. బీఆర్‌ఎస్ పాలనలో మంత్రిగా ఉన్నా జగదీష్‌రెడ్డి ఉమ్మడి జిల్లాకు చేసింది శూన్యమన్నారు. ఏ ఒక్క ప్రాజెక్టుకు నిధులు తీసుకురాలేదని, ధర్మారెడ్డిపల్లి, పిల్లాయిపల్లి కాలువల కాంట్రాక్ట్‌లను తన అనుచరులకు ఇప్పించి రైతులకు నీళ్లు ఇవ్వకుండా చేశారని ఆరోపించారు. అరెస్టు అవుతానని తెలిసే పదేపదే సీఎంపై విమర్శలు చేస్తున్నారని, ప్రభుత్వాన్ని ప్రశ్నించడం వల్లే తనను అరెస్టు చేశారని సానుభూతి పొందడానికి ముందస్తు ప్రయత్నాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీఓ శేఖర్‌రెడ్డి, తహసీల్దార్ లాల్‌బహదూర్‌శాస్త్రి, డీసీసీబీ వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ నంద్యాల భిక్షం రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి మాజీసర్పంచ్‌లు గంగుల వెంకటరాజిరెడ్డి, పున్న జగన్‌మోహన్, గోదాసు శిరీష, అప్పం లక్ష్మీనర్సు, గుత్తా నర్సిరెడ్డి, పూస బాలనర్సింహ, రాంచంద్రారెడ్డి, ఉప్పు ప్రకాష్, కడమంచి సంధ్య, గెగ్గెనపల్లి యాదిరెడ్డి, మాజీ ఎంపీటీసీలు రెహాన్, మహేందర్‌రెడ్డి, జ్యోతీ, శేఖర్‌గౌడ్, సాయికుమార్ గౌడ్, గాదె శోభారాణి , శ్రవన్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో విఫలం

భువనగిరిటౌన్ : ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. మంగళవారం పట్టణంలో ఆ పార్టీ జిల్లా కార్యాయలయంలో ఆ పార్టీ జనరల్ బాడీ సమావేశాన్ని చొప్పరి సత్తయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 29న వలిగొండ మండల కేంద్రంలో పార్టీ జిల్లా 4 వ మహాసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలకు హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షుడు సోమన సబిత, మండల, పట్టణ కార్యదర్శులు దాసరి లక్ష్మయ్య, పుట్ట రమేష్, సహాయ కార్యదర్శి ఉడుత రాఘవులు, చింతల పెంటయ్య, మరిపెల్లి రాములు, బద్ద వెంకటరెడ్డి, ఠాగూర్, షర్ఫుద్దీన్, కూరాకుల అబ్బులు, నాగపురి, యాదగిరి ఉన్నారు.

పేదల సొంతింటి కల నెరవేరుస్తున్నాం : ప్రభుత్వ విప్



కదిరేణిగూడెంలో ఇందిరమ్మ ఇంటిని ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

మోటకొండూర్: పదేళ్ల నిరీక్షణ అనంతరం పేదల సొంతింటి కలను నెరవేరుస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం కదిరేణిగూడెంలోని శామల లక్ష్మిఅశోక్ ఇందిరమ్మ గృహప్రవేశానికి విచ్చేసి యాట, పట్టువస్త్రాలు అందజేశారు. అనంతరం కాటేపల్లి, ముత్తిరెడ్డిగూడెం, చాడ, చామాపూర్, తేర్యాల, పెద్దబావి, అమ్మనబోలు, ఇక్కుర్తి గ్రామాల్లో పలు అభివృద్ధి పనులు ప్రారంభించడంతోపాటు వివిధ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఇక్కుర్తిలో భువనగిరి ఆర్‌డీఓ కృష్ణారెడ్డితో కలిసి ఇందిరమ్మ ఇంటి ప్రొసీడింగ్ పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైత్యన, యెల్లంల సంజీవరెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ పచ్చిమట్ల మదార్‌గౌడ్, గంగాపురం మల్లేష్, కొంతం మోహన్ రెడ్డి, భాస్కరుణి రఘునాథరాజు, సిరబోయిన మల్లేష్ యాదవ్, ఇల్లందుల మల్లేష్ గౌడ్, తండ పాండురంగయ్య గౌడ్, బోయిని ఝాన్సీ, పచ్చిమట్ల మాధవి, ఐలయ్య, సంతోష్‌గౌడ్, చాడ శశిధర్‌రెడ్డి, ఆకుల శ్రీనివాస్, గంగారపు సాగర్, శీల బాలకృష్ణ, జల్దార్ రాజు, సాపిడి ఉపేందర్, మల్కయ్య, దడిగ పరశురాములు, భూమండ్ల శ్రీనివాస్, బాల్ద రామకృష్ణ, కొరటికంటి శ్రీధర్‌గౌడ్ పాల్గొన్నారు.

ఎన్నికలకు సిద్ధం కావాలి



మాట్లాడుతున్న కాసం వెంకటేశ్వర్లు

యాదగిరిగుట్ట: రాష్ట్రంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులంతా సిద్ధం కావాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. యాదగిరిగుట్ట పట్టణంలో మంగళవారం జరిగిన బీజేపీ స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాలలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రభారీ చాడ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో బీజేపీ అధిక స్థానాల్లో విజయం సాధించేలా ప్రతి మండల కేంద్రంలో వర్క్‌షాప్‌లను నిర్వహించాలన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యశాలలో స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా కన్వీనర్ పాశం భాస్కర్, జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య, పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్, మండల అధ్యక్షురాలు గుంటిపల్లి మహేశ్వరి సత్యం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రచ్చ శ్రీనివాస్, వేముల అశోక్, పడమటి జగన్మోహన్ రెడ్డి, చందా మహేందర్‌గుప్త, పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, కొప్పుల యాదిరెడ్డి, యాట పెంటయ్య, సోమ నర్సయ్య, ఇంద్రారెడ్డి, డీఎల్‌ఎన్‌గౌడ్, పక్కీర్ రాజేందర్‌రెడ్డి, కిషన్ నాయక్, కపిల్, దేవేందర్, ఆయా మండలాల, పట్టణాల అధ్యక్షులు, ప్రధాన కా ర్యదర్శులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మా భూములు మాకే ఇవ్వాలి



కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న దళితులు, సీపీఐ నాయకులు

భువనగిరిటౌన్ : మాకు కేటాయించిన భూములను మాకే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మంగళవారం భువనగిరిలో కలెక్టరేట్ ఎదుట తుర్కపల్లి మండలం గోపాలపురం గ్రామానికి చెందిన దళితులు, సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. అనంతరం కలెక్టరేట్‌లో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, ఏశాల అశోక్ మాట్లాడారు. గోపాలపురం గ్రామంలో సర్వే నంబర్ 8,9లో 1 .20 భూమిని కొన్నేళ్ల క్రితం దళితులకు కేటాయించి లావణి పట్టాలు ఇచ్చారని, ప్రస్తుతం దళితుల ఆధీనంలోనే ఉన్న సదరు భూమిని కొందరు కబ్జా చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వల్లపు భగవంతు కాశ బోయిన పెద్దలు, దొంకెని మల్లయ్య, పాండాల భిక్షపతి, మోత్కుపల్లి రాములమ్మ, అయ్యగళ్ల హేమలత, మోత్కుపల్లి మల్లమ్మ, మోత్కుపల్లి పోచమ్మ, రేణుక, సునీత, కొండమడుగు రాజయ్య, దుర్గమ్మ పాల్గొన్నారు.

ఐక్యంగా పోరాడాలి

భువనగిరి : సమస్యల పరిష్కారానికి గొర్రెలు, మేకల కాపరులు ఐక్యంగా పోరాడాలని గొర్రెల, మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కిల్లె గోపాల్, కార్యదర్శి ఉడుత రవీందర్ అన్నారు. మంగళవారం మండలంలోని రాయగిరిలో నిర్వహించిన గొర్రెల, మేకల పెంపకం దారుల సంఘం జిల్లా మహాసభల్లో వారు పాల్గొని మాట్లాడారు. దయ్యాల నర్సింహ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు యాదగిరి, నాయకలు కల్లూరి మల్లేశం, బండారు నర్సింహ, ముద్దెపురం రాజు, బాలనర్సయ్య, బోలగాని జయరాములు, వెంకటేష్, ముత్యాలు, శ్రీశైలం పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సీత్లా పండుగ



భువనగిరి : ఆకుతోటబావి తండాలో నైవేద్యం తీసుకుని వెళ్తున్న గిరిజన మహిళలు

భువనగిరి : మండలంలోని ఆకుతోటబావి తండాలో మంగళవారం సీత్లా పండుగను వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గిరిజన మహిళలు సాంప్రదాయ దుస్తులు ధరించి ఆట పాటలతో ఊరేగింపుగా వెళ్లి గ్రామ దేవతలకు నైవేద్యం సమర్పించొ వర్షాలు కురువాలని పూజలు చేశారు.

బొమ్మలరామారం : మండలంలోని మైలారంకింది తండాలో మంగళవారం సీత్లా పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీత్లా భవాని అమ్మవారికి పాయసం, గుగ్గిళ్లను నైవేద్యంగా సమర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సరియా నాయక్, శ్రీరాములు నాయక్, హరిశంకర్, బాలోజి, రమేష్ నాయక్, రాకేష్, శ్రీకాంత్, జీవుల, సుధాకర్, లక్ష్మణ్, పరమేష్ పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండలంలోని రాంపూర్ తండాలో మంగళవారం సీత్లా పండుగను వైభవంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం పీటీసీ బద్దు నాయక్, గ్రామస్తులు హీరాలాల్, శత్రునాయక్, మహేందర్, సంతోష్, నరేందర్, ఆమర్,శంకర్, పట్లునాయక్, తదితరులు పాల్గొన్నారు.



బొమ్మలరామారం: మైలారంకింది తండాలో సీత్లా వేడుకలో పాల్గొన్న గిరిజనులు

నిజమైన అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

చౌటుప్పల్ : కులాలు, మతాలు, రాజకీయాలతో సంబంధం లేకుండా నిజమైన అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. చౌటుప్పల్‌లో మంగళవారం చేపట్టిన రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో ఒక్కరికి కూడా రేషణ్‌కార్డు ఇవ్వలేదన్నారు. గతంలో ప్రభుత్వ పథకాలు కేవలం బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలకే దక్కేవన్నారు. తమ ప్రభుత్వంలో అలా కాకుండా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్నామన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో రేషన్ బియ్యం దళారులపాలవ్వగా నేడు సన్న బియ్యంతో భోజనం చేస్తున్నారని తెలిపారు. కొన్ని కారణాలతో ఇందిరమ్మ ఇళ్లు కోల్పోయిన వారికి ఇళ్లు ఇచ్చే బ్యాధ్యత తనదేనన్నారు. ఆసరా పెన్షన్లు సైతం ఇప్పిస్తానన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన అన్ని హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తామని తెలిపారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ గత ప్రభుత్వం నూతన రేషన్‌కార్డులు ఇవ్వక పోగా కుటుంబసభ్యుల పేర్లను కూడా చేర్చలేదన్నారు. అర్హులందరికీ రేషన్‌కార్డులు ఇవ్వడమే కాకుండా సన్నబియ్యం సరఫరా చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, తహసీల్దార్ వీరాబాయి, మున్సిపల్ కమీషనర్ గుత్తా వెంకట్రాంరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, మాజీ జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, మార్కెట్ వైస్‌చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, రామాలయం చైర్మన్ బొబ్బిళ్ల మురళి, ఆర్‌ఐలు సుధాకర్‌రావు, బానాల రాంరెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్‌కు కృష్ణా జలాల కేటాయింపులు పెంచాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

చౌటుప్పల్ : చౌటుప్పల్‌కు కృష్ణా జలాల కేటాయింపులు పెంచాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం 2011జనాభా లెక్కల ప్రకారంగా 30వేల మంది కోసం నీటి సరఫరా చేస్తున్నారని తెలిపారు. ఇప్పుడు ఇక్కడ లక్ష మంది నివాసం ఉంటున్నారని తెలిపారు. ఆ ప్రకారంగా మరింత అదనంగా నీటి కేటాయింపులు పెంచి ప్రజల దాహార్తిని తీర్చాలని అధికారులకు సూచించారు. సమావేశంలో సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు బచ్చనగోని గాలయ్య, పల్లె శేఖర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, రామలింగం, సుధాకర్, నర్సింహ, వెంకటేశం, భిక్షపతి, అంజయ్య పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

చెక్కు అందజేత

భువనగిరి : పట్టణంలోని 8వ వార్డుకు చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త భార్గవ తేజ ఇటీవల రోడ్డు ప్రమాదం మృతి చెందాడు. బీఆర్‌ఎస్ పార్టీ ప్రమాద బీమా నుంచి మంజూరైన రూ. 2లక్షల చెక్కును మాజీఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి మంగళవారం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ జడల అమరేందర్, రైతు సమన్వయ సమితి జిల్లా మాజీ కన్వీనర్ కోల్పుల అమరేందర్, పార్టీ పట్టణకమిటి అధ్యక్ష, కార్యదర్శులు ఏవీ కిరణ్‌కుమార్, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, ఇట్టబోయిన గోపాల్, అజీమోద్దీన్, సుదర్శన్ పాల్గొన్నారు.

రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిగా నాగభూషణం

భువనగిరిటౌన్ : రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిగా భువనగిరి పట్టణానికి చెందిన పసుపునూరి నాగభూషణంను నియమిస్తూ మంగళవారం అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గంపా నాగేందర్ నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ మిల్లర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో శ్రమదానం

రామన్నపేట : రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో శ్రమదానం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జగదీష్, ప్రోగ్రాం ఆఫీసర్లు వుప్పల నర్సింహారావు, దొడ్డి అశోక్, అధ్యాపకులు వెంకట్‌రెడ్డి, కిరణ్, నాగేష్, శ్రీకాంత్, ఉపేందర్‌రావు, పున్నారావు, జీవీ రావు, అశోక్, శ్రవన్, పరశురాములు, ప్రసూనాదేవి, నిర్మల, కవిత, రాజేశ్వరి పాల్గొన్నారు.

నీటి హక్కులు కాపాడుకోవాలి

భువనగిరి : గోదావరిలో తెలంగాణ నీటి హక్కులు కాపాడుకోవాలని బీఆర్‌ఎస్‌వీ జిల్లా అధ్యక్షుడు ఒగ్గు శివకుమార్ అన్నారు. పట్టణంలోని శ్రీ నవ భారత్ డిగ్రీ కళాశాలలో మంగళవారం బనకచర్ల జల దోపిడీ అడ్డుకోవాలని కోరుతూ బీఆర్‌ఎస్‌వీ ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో దేవరపల్లి ప్రవీణ్‌రెడ్డి, కనకాల మహేష్, మున్నా, అరవింద్ పాల్గొన్నారు.

పోగొట్టుకున్న ఫోన్లు అప్పగింత

భువనగిరిటౌన్ : పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి బాధితులకు భువనగిరి పట్టణ ఇన్‌స్పెక్టర్ రమేష్‌కుమార్ మంగళవారం సెల్ ఫోన్లు అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల సెల్‌ఫోన్లు పోగొట్టుకుని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన 30మంది సెల్‌ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి వారికి అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌ఐలు కుమారస్వామి, జయరాజు ఉన్నారు.

అక్రమంగా తరలిస్తున్న ఆవుల పట్టివేత

చౌటుప్పల్ రూరల్: అక్రమంగా కబేళాకు తరలిస్తున్న ఆవులను మంగళవారం చౌటుప్పల్ పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట పట్టణంలోని సుజాత నగర్‌కు చెందిన బానోతు సురేందర్, కోదాడకు చెందిన ఎస్‌కే యూసఫ్ కోదాడ సంతలో ఆవులను కొనుగోలు చేసి బొలేరో వాహనంలో హైదరాబాద్‌లోని కబేళాకు తరలిస్తుండగా.. చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌ప్లాజా వద్ద వాహనాలను తనిఖీల్లో భాగంగా పోలీసులు పట్టుకున్నారు. బొలేరో వాహనంలో 8 ఆవులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. సురేందర్, యూసుఫ్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ మన్మథకుమార్ తెలిపారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

భువనగిరిటౌన్ : పట్టణంలోని 700 సర్వే నంబర్‌లో పట్టాలు ఇచ్చిన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎండీ జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అన్నారు. మంగళవారం పట్టణంలోని సుందరయ్య భవన్‌లో పార్టీ పట్టణ కమిటీ సభ్యుడు గంధ మల్లమాతయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, బండెల ఎల్లయ్య, వనం రాజు, కల్లూరి నాగమణి, కమిటీ సభ్యులు బర్ల వెంకటేష్, పర్వత్ బాలకృష్ణ, చింతల శివ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడికి పరామర్శ

మోత్కూరు : అనారోగ్యంతో బాధపడుగు మండలంలోని దత్తప్పగూడెం గ్రామంలోని ఆయన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఆయిల్‌ఫెడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి ని మంగళవారం మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

బస్సు సర్వీస్‌ను పునరుద్ధరించాలని వినతి

చౌటుప్పల్ రూరల్: చౌటుప్పల్–వలిగొండ మధ్య రద్దు చేసిన షటిల్ బస్సు సర్వీస్‌ను పునరుద్ధరించాలని కోరుతూ మందోళ్లగూడెం మాజీ సర్పంచ్ నెట్టు యాదయ్య మంగళవారం నల్లగొండ డిపో ఆర్‌ఎంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందోళ్లగూడెం, సింగరాయచెర్వు, కుంట్లగూడెం, నేలపట్ల గ్రామాల మీదుగా గతంలో ఉన్న బస్సును రద్దు చేయడంతో విద్యార్థులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఉలిపే రవికుమార్ , పలువురు గ్రామస్తులు ఉన్నారు.

ఆంజనేయస్వామికి ఆకుపూజ

యాదగిరిగుట్ట: యాదగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయానికి క్షేత్రపాలకుడిగా ఉన్న శ్రీఆంజనేయస్వామికి అర్చకులు మంగళవారం ఆకుపూజను విశేషంగా నిర్వహించారు. ఆంజనేయస్వామికి ఇష్టమైన రోజు కావడంతో ప్రధానాలయంతో పాటు విష్ణు పుష్కరిణి వద్ద, పాతగుట్ట ఆలయాల్లో సిందూరంతో పాటు పాలతో అభిషేకించారు. అనంతరం తమలపాకులతో అర్చన జరిపించారు. హనుమంతుడికి ఇష్టమైన నైవేధ్యాన్ని సమర్పించి, భక్తులకు ప్రసాదంగా అందజేశారు. ఇక ప్రధానాలయంలో నిత్య పూజలు సంప్రదాయంగా జరిగాయి. శ్రీసుదర్శన నారసింహ హోమం, గజవాహన సేవ, నిత్య కల్యాణం, బ్రహ్మోత్సవం జరిపించి, సాయంత్రం వెండి జోడు సేవలు నిర్వహించారు.

స్వచ్ఛంద సంస్థల సహకారం అభినందనీయం

భువనగిరి : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి స్వచ్ఛంద సంస్థలు అందజేస్తున్న సేవలు అభినందనీయమని డీఈఓ సత్యనారాయణ అన్నారు. మంగళవారం మండలంలోని రాయగిరి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు కుందా ఫౌండేషన్ సమకూర్చిన స్టడీ చైర్స్, రైటింగ్ ప్యాడ్స్‌ను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ ప్రతీక్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ భాగ్యమ్మ, ప్రధానోపాధ్యాయులు అండాలు తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన బియ్యంలో తెల్ల పురుగులు



బియ్యంలో పురుగులు

మోత్కూరు: మోత్కూరు సివిల్ సప్లయ్ గోదాం నుంచి మోత్కూరు, ఆత్మకూరు(ఎం), అడ్డగూడూరు, గుండాల మండలాల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలకు సరఫరా అయ్యే మధ్యాహ్న భోజనం బియ్యంలో పురుగులు కనిపించడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. మోత్కూరు మున్సిపల్ పరిధిలోని బుజిలాపురం జెడ్పీహెచ్‌ఎస్‌కు జూలైలో పంపిణీ చేసిన బియ్యం నాణ్యతగా లేకపోవడంతో 2 పర్యాయాలు సివిల్ సప్లయ్ గోదాంకు తిరిగి పంపించినట్లు మంగళవారం హెచ్‌ఎం సత్యనారాయణ తెలిపారు. పాఠశాలలో సుమారు 40మంది విద్యార్థులు చదువుతుండగా.. క్వింటాల్‌న్నర బియ్యం మధ్యాహ్న భోజనం కోసం కేటాయించారని, జూలైలో వచ్చిన బియ్యంలో తెల్ల పురుగు, నల్ల పురుగు ఉండటం గమనించి తిరిగి బియ్యాన్ని మోత్కూరులోని సివిల్ సప్లై గోదాంకు పంపించినట్లు ఆయన పేర్కొన్నారు. మూడోసారి స్టీమ్ రైస్‌ను ఉపాధ్యాయులతో కలిసి పాఠశాలకు తీసుకొచ్చినట్లు తెలిపారు. ఈ విషయంపై గోదాం ఇన్‌చార్జి ఎండీ లాయక్‌అలీని వివరణ కోరగా.. ఇటీవల జిల్లా అడిషనల్ కలెక్టర్ ఆదేశాల మేరకు సుమారు 300 క్వింటాళ్ల బియ్యాన్ని రైస్ మిల్లులో శుభ్రం చేయించామని తెలిపారు. బుజిలాపురం జెడ్పీహెచ్‌ఎస్‌కు ఆ బియ్యం ఎలా వెళ్లాయో తెలియదని, ఉపాధ్యాయులు పురుగులు ఉన్నట్లు తన దృష్టికి తీసుకురాగానే స్టీమ్ రైస్ పంపించామని ఆయన పేర్కొన్నారు.

ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి



మాట్లాడుతున్న వీరేశం

ఆలేరు: ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. ఆలేరు పట్టణంలో సాధన సమితి నాయకులు మంగళవారం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు పసునూరి వీరేశం,మొరిగాడి చంద్రశేఖర్,ఆర్.జనార్ధన్, చెక్క వెంకటేష్, భిక్షపతి, నాగయ్య, నర్సింహులు, పేరపు రాములు,పుట్ట మ ల్లేష్, ఎండీ.సలీం, పాల్,ఉప్పలయ్య పాల్గొన్నారు.